# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.05.03.2018.**

## <u>పనిచేస్తున్న ఎలక్ట్రికల్ షాపులో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితుల అరెస్ట్</u>

***వారి వద్ద నుండి సుమారు రూ. 40 వేలు విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.04.03.2018వ తేది విజయవాడ, వన్‌టౌన్, సామారంగంచెక్ సెంటరులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గమనించిన సిసిఎస్ పోలీసు వారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు వారు పనిచేస్తున్న ఎలక్ట్రికల్ షాపులో వైరు కాయిల్స్ మరియు ఎలక్ట్రికల్ కాపర్ వైరు బండిల్స్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి రూ.40 వేలు విలువ కలిగిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది

**<u>నిందితుల వివరాలు:</u>**

**1) విజయవాడ, భవానీపురంకు చెందిన షేక్ సవాంఖాన్ అలియాస్ సాబీర్ ఖాన్(19)**
**2) విజయవాడ, భవానీపురంకు చెందిన షేక్ హుస్సేన్ అలియాస్ బాబు (19)**
**3) గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన దార్ల నరశింహారావు (40)**

విచారణలో... పై నిందితులు విజయవాడ, వన్‌టౌన్, కాన్వెంట్ వీధిలో శేకర్ అండ్ రావ్ ఎలక్ట్రికల్ షాపులో పనిచేయచున్నారు వీరు ముగ్గురు చెడువ్యసనాలకు అలవాటు పడి వారు పనిచేయగా వచ్చు సంపాదన వారి అవసరాలకు మరియు వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలనే ఈ క్రమంలో వీరు ముగ్గురు కలసి వారు పనిచేస్తున్న ఎలక్ట్రికల్ షాపులో ఎలక్ట్రికల్ కాయిల్స్ మరియు ఎలక్ట్రికల్ కాపర్ వైరు బండిల్స్‌ను దొంగిలించి వాటిని అమ్ముకుని వాటిద్వారా వచ్చే సంపాదనతో వారి అవసరాలు వ్యసనాలను తీర్చుకోవచ్చు అని ఈ క్రమంలో ముగ్గురు పథకం ప్రకారం కొంత కాలం నుండి వారి షాపు యజమానికి తెలియకుండా షాపులోని దొంగతనానికి పాల్పడటం జరిగింది.

ఈ క్రమంలో ఎలక్ట్రికల్ షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారు వారికి వచ్చిన సమాచారం మేరకు నిందితులను గుర్తించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.4.03.18న విజయవాడ, భవానీపురం, కుమ్మరిపాలెం సెంటర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని మరియు ఇద్దరు మహిళలను గుర్తించి అరెస్ట్ చేసి, వారు దొంగిలించిన రూ.40 వేలు విలువ చేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది

--xx--